# ఫీజుల నియంత్రణ చట్టం తేవాలి

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు
- ప్రైవేటు, కార్పోరేట్ విద్యాసంస్థల దోపిడీ ఆపాలి
- నిబంధనలు పాటించని విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలి
- రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు



**కొత్తగూడెం, మే25(కెరటం ప్రతినిధి)**

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ), భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం కొత్తగూడెం స్థానిక టీచర్స్ భవన్ లో తెలంగాణ రాష్ట్రంలో ఫీజుల నియంత్రణ చట్టం-ఆవశ్యకత అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బయ్యా అభిమన్యు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి.నాగరాజు ముఖ్య అతిథిగా హాజర య్యారు. పాఠశాల ఫీజుల నియంత్రణకు క్రమబద్ధమైన విధానాన్ని తీసుకురావాలని, అందరికీ నాణ్యమైన విద్య అందుబాటులో ఉండేలా చూడటం లక్ష్యంగా పాఠశాల ఫీజు నియంత్రణ కమిటీని ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొన్ని పాఠశాలలు ప్రతి విద్యా సంవత్సరంలో 10% నుండి 30% వరకు ఫీజులను పెంచుతున్నా యనీ, ప్రైవేట్ పాఠశాలల్లో పెరుగుతున్న విద్య ఖర్చులను ఎదుర్కొంటున్న తల్లిదండ్రులపై ఆర్థిక భారాన్ని తగ్గించడం దీని ప్రధాన లక్ష్యంగా ఉండాలని అన్నారు. ప్రొఫెషనల్ కోర్సులకు సంబంధించి తెలంగాణ అడ్మిషన్ అండ్ ఫీజు రెగ్యులేటరీ కమిటీ (టీఏఎఫ్ఆర్సీ) తరహాలో ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల పర్యవేక్షణ, నియంత్రణ కమిటీ వేయాలన్నారు. ఇంతకుముందు, పాఠశాలలు తమ ఫీజు నిర్మాణాలను పాలకమండలి ద్వారా నిర్ణయించడానికి అనుమ తించారనీ, ఇందులో పాఠశాల అధ్యక్షుడు, ప్రిన్సి పాల్, ఉపాధ్యాయ సిబ్బంది ప్రతినిధి, తల్లిదండ్రులు-ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు జిల్లా విద్యా అధికారి (డిఈవో) నామినేట్ చేసిన పేరెంట్స్ ఉన్నారన్నారు. పాఠశాల ఫీజు నియంత్రణ కమిటీని ఏర్పాటు చేయడం వల్ల తల్లిదండ్రులకు ఎంతో కొంత ఉపశమనం కలుగుతుందనీ, తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ పాఠశాలల్లో మరింత పారదర్శకంగా, న్యాయబద్ధంగా ఫీజులు ఉండేలా కోరారు. దేశం వ్యాప్తంగా 15 రాష్ట్రాల్లో ఫీజుల నియంత్రణ చట్టం అమల్లో ఉందని అన్నారు. ఎల్ కెజీ ఫీజులు 50 వేల నుండి లక్ష రూపాయల దాకా ఉన్నాయనీ, ఇంటర్నేషనల్ పాఠశాలల పేరుతో నర్సరీ చదివే విద్యార్థుల నుండి 4 లక్షల రూపాయలు వసూళ్లు చేస్తున్నారన్నారు.

రాష్ట్రంలో 10,700 పైచిలుకు కార్పొరేట్, ప్రైవేట్ స్కూల్స్ ఉండగా, వీటిలో దాదాపు 32 లక్షల మంది చదువుతున్నారు. ఈ విద్యాసంస్థల్లో అడ్మిషన్ల కోసం వెళ్లిన తల్లిదండ్రులకు ఫీజులు చూస్తే దిమ్మ తిరుగుతోంది. గత సంవత్సరం ఫీజు కంటే 25 నుంచి 50 శాతం వరకు ఫీజులు ప్రైవేట్ సూళ్లు పెంచుతున్నాయి. స్కూళ్ల స్థాయి, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఫీజులు పెంచుతున్నారు. ఆఖరికి పుస్తకాలు, బూట్లు, టై, బెల్ట్ వరకు ఇష్టం వచ్చినట్లు రేటు పెట్టి అమ్ముతున్నారు. నిజానికి స్కూళ్ల పరిధిలో ఇవి అమ్మకూడదనే ప్రభుత్వ నిబంధన ఉన్నా యాజమాన్యాలు పట్టించుకోవడం లేదు. కొన్ని సూళ్లకు మౌలిక సదుపా యాలు లేకపోయినా అధికారులు అనుమతులు ఇస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఫీజుల నియంత్రణపై 2017 మార్చ్ నెలలో ప్రొఫెసర్ తిరుపతిరావు నేతృత్వంలో కమిటీ వేసిందనీ, ఆ కమిటీ వివిధ రాష్ట్రాల్లోని స్కూళ్లలో అధ్యయ నం చేసి ప్రభుత్వానికి నివేదిక ఇచ్చిందనీ, అందులో ఏటా 10 శాతం ఫీజు పెంచుకోవచ్చని ప్రతిపాదించిందనీ, అయితే ఫీజుల వివరాలు ప్రజలకు తెలిసేలా ప్రభుత్వ వెబ్సైట్లో ఉంచాలని సూచించింద న్నారు. స్కూల్ ఫీజుల పెంపును నియంత్రించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఓ చట్టం చేయాలని నిర్ణయించిందన్నారు. 2022 జనవరి 17న జరిగిన మంత్రివర్గ సమావేశంలో 11 మంది మంత్రులతో ఫీజు నియంత్రణకు విధివిధానాలు రూపొందించేందుకు ఉప సంఘాన్ని నియమించిందనీ, ఈ కమిటీ కూడా ప్రతి ప్రైవేట్, కార్పొరేట్ స్కూల్లో 10 శాతానికి మించి ఫీజు పెంచడానికి వీలులేదని సిఫారసులు చేసిందన్నారు. వీటిపై ప్రత్యేక చట్టం చేసేందుకు అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టాల న్నారు. కానీ ఆ ప్రయత్నం జరగలేదన్నారు.ప్రత్యేక చట్టం చేయాలని విద్యార్థి సంఘాలు, పేరెంట్స్ అసోసియేషన్ నిరసనలు వ్యక్తం చేస్తున్నా ప్రభుత్వ పెద్దలు పట్టనట్టు వ్యవహరిస్తున్నారన్నారు. వాస్తవానికి ఏ విద్యా సంస్థనైనా ట్రస్ట్ పేరిట నడపాలనీ,దానికి ఒక గవర్నింగ్ బాడీ ఏర్పాటు చేయాలనీ, అయితే కార్పొరేట్ పాఠశాలల్లో నామమాత్రంగా గవర్నమెంట్ బాడీ చూపిస్తున్నా, అధికారం మొత్తం యాజమాన్యం చేతుల్లో ఉంటోందన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజులు నియంత్రణలో ఉండేటట్టు విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న విద్యార్థి సంఘాలు, తల్లిదండ్రులు డిమాండ్ చేసారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బి వీరభద్రం, పిడి ఎస్ యూ జిల్లా కార్యదర్శి కాంపాటి పృథ్వీ, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు లిక్కి బాలరాజు, కాళంగి హరికృష్ణ, పిడిఎస్ యూ జిల్లా కార్యదర్శి గణేష్, భారత బచావో జిల్లా అధ్యక్షులు తాండ్ర వెంకటేశ్వర్లు, ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ లక్ష్మీ, పిఎన్ఎం జిల్లా కార్యదర్శి కె సమయ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎం నాగ కృష్ణ,జె భవ్య, జిల్లా కమిటీ సభ్యులు రామ్ చరణ్, యశ్వంత్,సుధీర్, పేరెంట్స్ అసోసియేషన్ బాధ్యులు, టీచర్స్ అసోసియేషన్ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రశ్నించే గొంతుకను అఖండ మెజారిటీతో గెలిపించాలి

- తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలి
- విద్యావంతులూ...! విజ్ఞతతో ఓటెయ్యండి...!!
- కాంగ్రెస్ పార్టీ పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు
- ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో భాగంగా పాల్వంచలో విస్తృత ప్రచారం
- పాల్గొన్న సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎడవల్లి కృష్ణ, సీపీఐ, సీపీఎం, టిజేఎస్ నాయకులు



**కొత్తగూడెం, మే25(కెరటం ప్రతినిధి)**

సిపిఐ, సిపిఎం, టిజెఎస్ పార్టీలు బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని, విద్యావంతులూ...! విజ్ఞతతో ఓటెయ్యండని, తీన్మార్ మల్లన్న గెలుపు చారిత్రక అవసరమని ప్రతి పట్టబధ్ర ఓటరు కాంగ్రెస్ పార్టీ వైపే ఉన్నారని, విజ్నులైన ప్రతి పట్టబద్రుల ఓటరు ప్రశ్నించే గొంతుకైన తీన్మార్ మల్లన్నను అఖండ మెజారిటీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు కోరారు. వరంగల్ నల్గొండ ఖమ్మం ఎమ్మెల్సీ ఉప ఎన్నికల కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న విజయాన్ని కాంక్షిస్తు చివరి రోజైన శనివారం ఉదయం 10 గంటల నుండి పాల్వంచ గుడ్ మార్నింగ్ హెూటల్ నుంచి నటరాజ్ సెంటర్ మీదుగా మార్కెట్ ఏరియాలో సీపీఐ, సీపీఎం, టిజేఎస్, కాంగ్రెస్ నాయకుల ఉమ్మడి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాగంగా కాంగ్రెస్ పార్టీ పాల్వంచ పట్టణ అద్యక్షలు నూకల రంగారావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎడవల్లి కృష్ణ గ్యాడ్యుమేట్ ఓటర్లు, డాక్టర్లను, ఈ సేవా కేంద్యంలో ఓట్లర్లను కలసి ఓట్లు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు ముత్యాల విశ్వవాదం, పట్టణ సీపీఐ కార్యదర్శ. అడుసుమిల్లి సాయి మామ, పుర్ణ చంద్రరావు. కాంగ్రెస్ నాయకులు జమ్ముల సీతారాంరెడ్డి, కాల్వ బాస్కరశ్రీ, చింతా నాగరాజు, కామరాజు విజయ్, బట్టు మురళీనామర్ దీపుల పూడి సురేష్, నల్లమల సత్యం, సాంబయ్య, చారి, ఇమ్మూక్యూర్, పెంకి శ్రీను, రషీద్, మంజూర్ అలీ, ఇజ్జగాని రవిగాడ్, రాంచందర్, దేవదానం, బాబు, కట్టా సామయ్య, గద్దల రమేష్, బట్టు ప్రవీణ్ దేవాలాల్, వాచీల శీను, దీని, పాషా, యుకయ్య తదితరులు పాల్గొన్నారు.

